పేరు : నర్రా గోపాల్ రావు,
తండ్రి: నర్రా వెంకట్రావు,
తల్లి : నర్రా రంగనాయకమ్మ
స్వస్థలం: నర్రవారిపాలెం, అద్దంకి.
పుట్టిన తేదీ: 05-12-1955.



ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మారుమూల గ్రామమైన చేకూరపాడులో 1962 వ సంవత్సరంలో "శ్రీ వేణు గోపాల స్వామి ఓరియంటల్ ఉన్నత పాఠశాల" స్థాపించబడినది. అతి కొద్ది మంది విద్యార్థ్యులు మరియు ఇద్దరు ఉపాధ్యాయులతో ఈ పాఠశాలను 6 వ తరగతి నుండి ప్రారంభించి 10 వ తరగతి వరకు పొడిగింపబడింది.

పాఠశాల పేరు క్లుప్తంగా "S V S O" ఉన్నత పాఠశాల. ఈ S V S O ఉన్నత పాఠశాలలో నేను వ్యాయామ ఉపాధ్యాయునిగా ది 31.07.1982 వ సంవత్సరంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాను. నాకు గ్రామీణ క్రీడలపట్ల ఉన్న మక్కువతో, కబడ్డీ ఆటను ఎంతో ప్రోత్సహించాను. ఆమేరకు 1989 వ సంవత్సరం, మే నెల, 5, 6 & 7 తేదీలలో స్వీయ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మన చేకూరపాడు గ్రామం లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగినది. ఇది ప్రకాశం జిల్లాలో మొట్ట మొదటి కబడ్డీ పోటీలుగా పేరొంది, మన "చేకూరపాడు" గ్రామం పేరు జిల్లావ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నది. తద్వారా మన స్కూలు విద్యార్థ్యులను ఎందరినో జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దే అవకాశం నాకు లభించింది.

అలాగే మన స్కూలు విద్యార్థులు జిల్లా స్థాయిలో బాల్ బ్యాట్మింటన్, టెన్నీ కాయిట్ మరియు యోగ క్రీడలందు ప్రధమ, ద్వితీయ స్థాయి బహుమతులు గెలుపొంది నాకు చాల ఆనందము కలిగించారు. ప్రత్యేకించి, మన స్కూలు విద్యార్థులు యోగ నందు వరుసగా 5 సంవత్సరములు ప్రధమ స్థానంలో నిలుచుట నాకు చాల సంతృప్తిని కలిగించింది. ఈ క్రమంలో కబడ్డీ పోటీలకు జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతగా

వ్యవహరించటం ముదావహము (సంతోషకరము). నేను ప్రకాశం జిల్లా కబడ్డీ క్రీడల సెక్రటరీ గాను మరియు 1994 నుండి 1998 వరకు జిల్లా బాల్ బ్యాట్మింటన్ అసోసియేషన్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించాను.

యోగ నందు నాకున్న అభిమానం, అపార జ్ఞానంతో ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, వారిని ఉన్నత స్థాయిలో నిలిపినందుకు గర్వపడుతున్నాను. ది 31-12-2013 న నేను పదవీవిరమణ గావించబడిన నాటి నుండి నేటి వరకు అనేక స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో యోగ శిక్షణ తరగతులను నిర్వహించించే అవకాశం నాకు కలగటం ఎంతో సంతోషముగా ఉన్నది.

05-09-2008 వ సంవత్సరము N.T.R ట్రస్ట్ భవన్, హైద్రాబాదు వారు నన్ను రాష్ట్ర స్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా గుర్తించి, గౌరవనీయులు శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారి చేతులమీదుగా సత్కరంచి అవార్డును అందచేస్తున్న నాటి చిత్రపటము.



05-05-2006 సంవత్సరమున జిల్లా విద్యాశాఖవారు, ప్రకాశం జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా గుర్తించి, సత్కరించిన నాటి చిత్రపటము.




| Name of the Student | Name of the sport | Place | Year |
|---|---|---|---|
| M. Sree Lakshmi | Sub Junior Nationals | Mangalore | 1987 |
| Kommineni Bala Tripura Vani | Gold Medal – Sub Junior Nationals | Mangalore | 1987 |
| Pokuri Lakshmi | Junior Nationals | Goa | 1989 |
| Nalamothu Aruna | Rural Nationals | Haryana | 1990 |
| Ravipati Punyavathi | Junior Nationals | Kurnool | 1991 |
| K. Sree Lakshmi | Sub Junior Nationals | Kolar | 1992 |
| Kommineni Sarada | Rural Nationals | Ranchi | 1995 |
| Narra Chaitanya Bharathi | Junior Nationals | Madhurai | 1997 |